

లక్ష్మణరావు గెలుపు కోరుతూ ముమ్మర ప్రచారం



కలిదిండి: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రజాసంఘాలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పలు ప్రజాసంఘాలు కలిదిండిలో ముమ్మర ప్రచారం నిర్వహించాయి. ప్రజా సమస్యలపై నిత్యం గళం విప్పిన లక్ష్మణరావు వంటి మేధావులను గెలిపించి, శాసన మండలికి పంపాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, సిఐటియు మండల కార్యదర్శి జె.మహేష్ కోరారు. పలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌలు రైతుకు ఉరి.. 'భూధార్'..!

భూయజమానులకే విశిష్ట గుర్తింపు సంఖ్య

ఆధార్ కార్డు తరహాలో 11 అంకెల విశిష్ట సంఖ్యతో భూధార్

జిల్లాలో జోరుగా సాగుతున్న 'భూధార్' ప్రక్రియ

రైతులకు అందించే ప్రభుత్వ పథకాలకు ఇక ఇదే ఆధారం

కౌలురైతులను పూర్తిగా పక్కన పట్టేసిన పరిస్థితి

రెండు జిల్లాల్లో 3 లక్షల మంది కౌలు రైతుల పరిస్థితేమిటో

కూటమి సర్కార్ తీరుపై సర్వత్రా ఆగ్రహం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కేంద్రంలోని మోడీ సర్కార్ కౌలురైతులకు చేస్తున్న అన్యాయానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సై అంటూ ముందుకు సాగుతోంది. ప్రభుత్వం అందించే ప్రతి సాయమూ భూయజమానులకే దక్కేలా తెచ్చిన 'భూధార్' కౌలురైతులకు ఉరితాడుగా మారనుంది. ఈ విధానం అత్యధికంగా కౌలురైతులు ఉన్న ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. వాస్తవ సాగుదారులైన కౌలురైతుల బతుకులను పూర్తిగా దెబ్బతీసేలా భూధార్‌ను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. పౌరుల గుర్తింపునకు ఆధార్ కార్డు తరహాలో రైతులకు గుర్తింపుకార్డులు ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ ప్రక్రియను తెరపైకి తెచ్చింది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం వంతపాడుతూ భూయజమానులందరికీ భూధార్ కార్డులు అందించే ప్రక్రియను ముమ్మరంగా చేపట్టింది. ఈ నెల 27వ తేదీలోపు 30 శాతం పూర్తి చేయాలని వ్యవసాయ, రెవెన్యూ అధికారులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. దీంతో రబీ సాగులో రైతుల సమస్యలను పూర్తిగా పక్కన పెట్టేసి వ్యవసాయ అధికారులంతా భూధార్ ప్రక్రియలో నిమగ్నమయ్యారు. 11 అంకెలు గల విశిష్ట సంఖ్యతో భూధార్ కార్డులను భూములున్న యజమానులకు అందజేసే ప్రక్రియ సాగుతోంది. ఇప్పటికే ఏలూరు జిల్లాలో 1,686 మంది భూములున్న రైతుల రిజిస్ట్రేషన్ సైతం జరిగింది. పశ్చిమలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక నుంచి భూధార్ ఆధారంగా రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు, వ్యవసాయ సంబంధిత సేవలు, యంత్రాల అందజేత, పంటల బీమా, పిఎం కిసాన్, రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అందనున్నాయి.



కౌలు రైతుల పరిస్థితి ఏమిటి?

వ్యవసాయ సాగులో భూయజమానుల పాత్ర చాలా తక్కువగా ఉంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల వ్యవసాయ సాగులో 70 శాతానికిపైగా కౌలురైతులే చేస్తున్నారు. రెండు జిల్లాల్లో దాదాపు మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. ఆరుగాలం కష్టపడి సాగు చేస్తూ అందరికీ అన్నం పెడుతున్న పరిస్థితి ఉంది. వాస్తవ సాగుదారులకు ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎప్పటి నుంచో కౌలురైతులు పోరాటం చేస్తున్నారు. అందులో భాగంగానే 2011లో కౌలురైతుల చట్టం వచ్చింది. 2019లో ఆ చట్టాన్ని సవరిస్తూ భూయజమానుల అంగీకారంతోనే కౌలుకార్డులు ఇవ్వాలని వైసిపి ప్రభుత్వం చేసిన చట్టం కౌలురైతుల బతుకులపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో 2024 మే నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కౌలు రైతులు వైసిపిని చిత్తుగా ఓడించారు. రెండు జిల్లాల్లో మొత్తం 14 అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లలో కూటమి అభ్యర్థులనే గెలిపించారు. తాము అధికారంలోకి వస్తే నూతన కౌలుచట్టం తెచ్చి కౌలురైతులను ఆదుకుంటామని కూటమి ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అధికారంలోకొచ్చాక దానికి భిన్నంగా కేంద్రంతో కుమ్మక్కై భూయజమానులకు భూధార్ ప్రక్రియను వేగంగా సాగిస్తోంది. భూదార్ కార్డుల జారీతో ఇక కౌలు రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే ఏ ఒక్క సాయమూ అందకుండాపోనుంది. కౌలుచట్టాలు సైతం పూర్తిగా నిర్వీర్యం కానున్నాయి. వాస్తవ సాగుదారుడైన కౌలురైతులకు తీరని అన్యాయం చేస్తున్న పరిస్థితి ఉంది. వ్యవసాయ సాగు చేయని భూయజమానుల జేబుల్లోకి ప్రభుత్వ సాయం వెళ్లనుంది. కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై కౌలురైతుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.



పట్టిసీమలో కలెక్టర్ వెట్రిసెల్విక్ వినతిపత్రం అందిస్తున్న పోలవరం జర్నలిస్టులు

జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

ముక్కువ ప్రజాశక్తి విలేకరిపై దాడికి వ్యతిరేకంగా నిరసనలు

... వార్త 6లో

కొల్లేరు ప్రజల సమస్యలపై 20న సిఎంతో సమావేశం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలపై చర్చించడానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, ఎంఎల్‌ఎలతో కలిసి ఈ నెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడితో సమావేశం కానున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. స్థానిక శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించిన అనంతరం కొల్లేరు సమస్య పరిష్కారానికి ఎలా ముందుకెళ్లాలనే దానిపై స్పష్టత వస్తుందన్నారు. మొదట ప్రజల తరఫున సుప్రీంకోర్టులో పిటిషన్ వేయాలని భావించగా, న్యాయ నిపుణుల సలహా మేరకు ప్రభుత్వమే పిటిషన్ దాఖలు చేస్తుందని తెలిపారు. మరోసారి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. జిల్లాలో శ్మశానవాటిక భూముల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు రూ.4 కోట్లు మంజూరయ్యాయని, ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ ముగియగానే పనులు చేపడతామని తెలిపారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి ఇప్పటికే రూ.కోటి మంజూరవ్వగా, మరో రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీ చెప్పారు.

జిబిఎస్‌పై ఆందోళన చెందొద్దు

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - ఏలూరు

జిబిఎస్ వ్యాధి పట్ల ప్రజలెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. ఈ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఏలూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర మందులు, ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. కార్డియాలజీ, న్యూరాలజీ జనరల్ మెడిసిన్ విభాగాల్లో అత్యవసర మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిబిఎస్ వ్యాధి గురించి వివిధ జిల్లాల్లో వార్తలు వస్తున్న నేపథ్యంలో దానికి అత్యవసరమైన ఇమ్యూనోగ్లోబ్యులిన్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాలన్నారు. జిబిఎస్ రోగులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించాలన్నారు. చికిత్స తీసుకోకుండానే చాలావరకు ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. జిబిఎస్ వ్యాధి కాళ్ళ వద్ద ప్రారంభమై పైవరకు వ్యాపిస్తుందన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు. తిమ్మిర్లు, నడవలేని స్థితిలో ఉంటే ప్రభుత్వ ఆస్పత్రికి రావాలన్నారు. సుగర్ రోగులకు అవసరమైన ఇన్సులిన్ ఇంజక్షన్, హీమోఫిలియా రోగులకు అవసరమైన ఫ్యాక్టర్ ఇంజక్షన్ కూడా అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో పెట్టుకోవాలని వైద్యాధికారులను సూచించారు. గుండె జబ్బులతో ఇబ్బంది పడుతున్న వారికి అవసరమైన టెనెక్ట్ ప్లే ఇంజక్షన్లు విస్తృతంగా స్టాక్ ఉంచుకోవాలన్నారు. మామూలు మార్కెట్లో వీటి ధరలు అందుబాటులో ఉండవని, ప్రాణాలు నిలబెట్టే ఈ ఇంజక్షన్లను నిరుపేదలకు అందుబాటులో ఉంచాలన్నారు. జిబిఎస్ కేసులు ఇతర జిల్లాల్లో నమోదవుతున్నందున దానికి సంబంధించి అవగాహన కూడా కల్పించాలని ఆయన సూచించారు.

గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి అభ్యర్థి

దిడ్ల వీరరాఘవులును గెలిపించాలి

ప్రజాసంఘాల ఆధ్వర్యాన ముమ్మర ప్రచారం

ప్రజాశక్తి - దెందులూరు

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాలు బలపర్చిన పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులును గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పివి.రామకృష్ణ కోరారు. సోమవారం మండలంలోని పోతునూరు, దోసపాడు, కొవ్వలి గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను లకిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజా, ఉద్యోగ, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తేందుకు బలమైన అభ్యర్థులు అవసరమన్నారు. అలాంటి వారిలో మొదటి వరసలో దిడ్ల వీర రాఘవులు ఉంటారని తెలిపారు. రాఘవులు గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాఘవులుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డి.నాగేంద్ర, పి.ఆనందరావు, శామ్యూల్, రాజు, జాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.




ప్రచారం చేస్తున్న ప్రజాసంఘాల నేతలు

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు

ప్రజాశక్తి - అమలాపురం

పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి దిగ్గ వీరరాఘవులు అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలోని స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా దిడ్ల వీర రాఘవులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కోసం చట్టసభల్లో పట్టభద్రుల వాణి వినిపించేలా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు గతంలో కూడా పోరాటం చేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సాధనాల వెంకటరావు, బొంతు రమణ, వడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలువురు ప్రముఖులను కలిసి రాఘవులు ఓట్లు అభ్యర్థించారు.



ఓట్లను అభ్యర్థిస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి రాఘవులు

హామీలు అమలుకు దశలవారి పోరాటం

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీల ధర్నాలు



ఏలూరులో...

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అంగన్వాడీల 42 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాలను అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేయాలని కోరుతూ సోమవారం స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం వద్ద ఉన్న ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు రజనీ అధ్యక్షతన నిర్వహించిన ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 42 రోజుల సమ్మె ఒప్పందం అమలుకు దశలవారి పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.విజయలక్ష్మి, పి.హైమావతి, నవతి, అరుణ, సీతామహాలక్ష్మి, అన్నపూర్ణ, జయసుధ, రోజా, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.



చింతలపూడిలో...

నూజివీడు టౌన్ : నూజివీడు సిడిపిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యాన ధర్నా చేశారు. అనంతరం ఇన్‌చార్జి సిడిపిఒ ధనలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజకుమారి, ఆదిలక్ష్మి, మనీషారాణి, వెంకటేశ్వరమ్మ, ప్రసన్న, పద్మ, దుర్గ, తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

చింతలపూడి : అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చింతలపూడి ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌విఎస్.నారాయణ, జిల్లా నాయకులు కుమారి, ప్రాజెక్టు యూనియన్ కార్యదర్శి మాణిక్యం మాట్లాడారు. ఈ ధర్నా కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్షురాలు సరోజిని నాయకత్వం వహించారు. ప్రాజెక్ట్ నాయకురాలు బి.ఫణివర్ధిని, ఈశ్వరి ప్రాజెక్ట్ అధికారి పి.మాధవికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ నాయకులు కె.కవిత, జి.సరళ దేవి, డి.హేమలత, సీతామహాలక్ష్మి, ఝాన్సీ, బాబి, చెన్నకేశ్వరి, అరుణ పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : బుట్టాయగూడెం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.పుష్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలోని కపామణి, టి.రామలక్ష్మి, భూదేవి, సుధ, వసుంధర, పార్వతి, వాణి, మంగతాయారు పాల్గొన్నారు.



నూజివీడులో...



భీమడోలులో...

కుక్కునూరు : కుక్కునూరు ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సిడిపిఒ లక్ష్మీకుమారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి యర్రం సాయికిరణ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న 164 సూపర్‌వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఈ ధర్నాలో అంగన్వాడీలు అన్నపూర్ణ, రాధ, మంగ, రమణ, విమల, నాగమణి, మాధవి, తులసి, శ్రీలత, గౌరీ, గౌతమి, వసంత పాల్గొన్నారు.

భీమడోలు : అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద ధర్నా చేశారు. ఐసిడిఎస్, భీమడోలు ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి యూనియన్ ప్రాజెక్ట్ స్థాయి అధ్యక్షురాలు జి.స్వర్ణకుమారి అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు సంఘీభావం తెలిపి మాట్లాడారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు, నిర్వాహకుల ఆధ్వర్యంలో ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి సిడిపిఒ షహనాజ్ బేగంకు వినతిపత్రం అందించారు.

జంగారెడ్డిగూడెం : ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఐసిడిఎస్ పిఒకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జి.విమల, ప్రాజెక్టు కార్యదర్శి పి.తులసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ అధ్యక్షులు పసల సూర్యారావు, సీనియర్ నాయకులు యు.సత్యనారాయణ, అంగన్వాడీ వర్కర్స్ లీడర్స్ సత్యవేణి, శ్యామల, శాంతి, సరోజిని పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.భారతి, ప్రాజెక్టు కార్యదర్శి పిఎల్‌ఎస్.కుమారి మాట్లాడుతూ, ప్రాజెక్టు ఉపాధ్యక్షులు జె.నాగవేణి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శుక్ల బోయిన రాంబాబు, సెక్టార్ లీడర్స్ ఎస్.సీత, జయలక్ష్మి, దివ్య, మణి, జ్యోతి, పద్మజ్యోతి, రాజామణి, మాధవి పాల్గొన్నారు.



కొయ్యలగూడెంలో...

సామాన్యులకు ఇబ్బందుల్లేకుండా ఏర్పాట్లు

తొక్కిసలాట జరగకుండా క్యూ లైన్ల నిర్వహణ

పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై

అధికారులతో కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజాశక్తి - పోలవరం

పట్టిసీమ మహా శివరాత్రి ఉత్సవాల్లో సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా చక్కని దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డిలకు ఆలయ ఇఒ, అర్చకులు ఆలయ మర్యాదలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 26న పట్టిసీమలో జరిగే శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో పట్టిసం రివర్ ఇన్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టిసీమలో ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యమూ లేకుండా నిర్వహించేందుకు శాఖల సమన్వయంతో పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. క్యూలైన్లలో భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కలిగేలా క్యూ లైన్లు నిర్వహించాలన్నారు. క్యూ లైన్లలో తొక్కిసలాట జరగకుండా వాటి నిర్వహణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయం వద్ద, ప్రధాన రహదారుల్లో రాకపోకలకు అంతరాయం కలుగకుండా, తొక్కిసలాట జరుగకుండా ట్రాఫిక్ నియంత్రణకు బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో పారిశుధ్య పనులను ప్రాధాన్యతతో నిర్వహించాలని, భక్తుల రద్దీకి తగ్గట్టుగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. తాగునీరు, ప్రథమ చికిత్స శిబిరాలు, ముఖ్యంగా గోదావరి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. యాత్రికులు స్నానం ఆచరించే గోదావరి వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్లు, స్త్రీలు బట్టలు మార్చుకునే గదులు, చలవ పందిళ్లు, రాత్రి పూట ఆలయ ప్రాంగణంలో విద్యుద్దీపాలు, వివిధ సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలు, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఉత్సవాలకు వివిధ జిల్లాల నుండి పెద్దఎత్తున వచ్చే అవకాశం ఉన్న దష్ట్యా అవసరాల మేరకు ఆర్‌టిసి బస్సులు నడపాలన్నారు. తాగునీరుకు హ్యాండ్ పంపులు, విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయమూ కలగకుండా జనరేటర్లు ఏర్పాటు చేయాలని, ఈ ఉత్సవాల సమయంలో మద్యం అమ్మకాలు జరగకుండా షాపులు తప్పనిసరిగా మూసివేయాలని అన్నారు. భక్తులను నదిని దాటించే సమయంలో ఫెర్రీ వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన పంట్లు, లాంచీలను ఏర్పాటు చేయాలని, వాటి సామర్థ్యానికి మించి ప్రజలను ఎక్కించకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. తొలుత పట్టిసీమ ఆలయంలో క్యూ లైన్లు తదితర ఏర్పాట్లను కలెక్టర్, జెసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్‌డిఒ వెంకటరమణ, డిపిఒ అనురాధ, డిఎస్‌పి వెంకటేశ్వరరావు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కుంచనచర్ల జగన్నాథరావు, ఆలయ కమిటీ సభ్యులు వీరభద్రరావు, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఆలయ ఇఒ చాగంటి సురేష్‌నాయుడు, సర్పంచి శ్రీరామమూర్తి, తహశీల్దార్ సాయిరాజు, ఎంపిడిఒ శ్రీనివాసరావు, సిఐ బాల సురేష్‌బాబు, ఎస్ఐ పవన్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ వెట్రిసెల్వి

19, 20 తేదీల్లో విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ మహాసభ

వాల్‌పోస్టర్లు ఆవిష్కరించిన ఎఐటియుసి, యూనియన్ నాయకులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రథమ మహాసభ ఈ నెల 19, 20 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్నట్లు ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ పశ్చిమగోదావరి జిల్లా కోశాధికారి కె.మల్లేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు మహాసభ వాల్‌పోస్టర్‌ను స్థానిక ఎఐటియుసి జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లు తీసుకొస్తున్న కారణంగా విద్యుత్ మీటర్ రీడర్లకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. విద్యుత్ మీటర్ రీడర్లకు విద్యుత్ సంస్థలోనే విద్యార్హత బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ ప్రథమ మహాసభ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు చెప్పారు. మహాసభకు రాష్ట్రంలో పనిచేస్తున్న 4,500 మంది మీటర్ రీడర్లు, పశ్చిమగోదావరి జిల్లాలో 327 మందికి ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రతినిధులు హాజరవుతున్నారని వారు తెలిపారు. విద్యుత్ మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ మహాసభలో భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ ఏలూరు నగర అధ్యక్షులు కె.శ్రీధర్‌రావు, నాయకులు కె.మురళీబాబు, ఆర్.అప్పలస్వామి, ఎం.సూరిబాబు, ఆర్.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.




పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎఐటియుసి నేతలు

నూజివీడు ఏరియా ఆసుపత్రిని సందర్శించిన వరల్డ్ బ్యాంక్ టీమ్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వరల్డ్ బ్యాంక్ టీం సోమవారం సందర్శించింది. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి, చికిత్సలు అందించే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరల్డ్ బ్యాంక్ టీమ్‌లో ఐసిఆర్ ఆధర్ జాయి డి బేయర్, టెక్నికల్ కన్సల్టెంట్ ఎస్.కృష్ణ, డాక్టర్ సునీత ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర సింగ్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆసుపత్రిలో వరల్డ్ బ్యాంక్ టీమ్

రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - ముసునూరు

గజానికో గుంత... ప్రజల చింత శీర్షికన ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి ఆర్అండ్‌బి శాఖాధికారులు స్పందించారు. మండలంలోని కొర్లకుంట గ్రామం నుంచి ముసునూరు మీదుగా ఏలూరు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బి రహదారిపై గుంతలు పూడ్చడం, మార్జిన్లు పెంచడం వంటి పనులను సోమవారం ఆర్అండ్‌బి శాఖాధికారులు, రాజకీయ నాయకులు చేపట్టారు.



మరమ్మతులు చేస్తున్న పొక్లెయిన్

కోడి మాంసం, గుడ్ల విక్రయాలు నిషేధం

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలో కోడి మాంసం, గుడ్ల విక్రయాలు నిషేధమని, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎంపిడిఒ మణికుమారి తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలంలో కోడిమాంసం, కోడిగుడ్లు అమ్మే షాపుల యజమానులకు పంచాయతీ సిబ్బంది నోటీసులు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీల్లో మైక్ ప్రచారం, టామ్‌టామ్ నిర్వహించి ప్రజలకు బర్డ్ ఫ్లూ, జిబిఎస్ వ్యాధుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. బర్డ్ ఫ్లూ, జిబిఎస్ వ్యాధుల దృష్ట్యా ప్రజలు కోడిమాంసం, కోడిగుడ్లకు కొంతకాలం దూరంగా ఉండాలని సూచించారు.

'రాజశేఖరం గెలుపునకు కృషి చేయాలి'

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎంఎల్‌సి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు కోరారు. మండలంలోని మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉపాధ్యాయులందరూ రాజశేఖరానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండలాధ్యక్షుడు అడపా నాగరాజు, జయవరపు శ్రీరామమూర్తి, నాయుడు రామకృష్ణారావు గౌడ్, ఆడుంఠ బాబీ, భీమవరపు జగన్మోహన్‌రావు, పిన్నమనేని మధు, లింగాలబోయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విలీన సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

రెండు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ విలీన సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సెక్రటేరియట్ సభ్యులు ధర్మల సురేష్ కోరారు. ఈ నెల 23న విజయవాడలో జరిగే రెండు న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభ వాల్‌పోస్టర్లను స్థానిక న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం రామ నరసయ్య భవనంలో సంఘం నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మల సురేష్ మాట్లాడుతూ రెండు పార్టీల తాజా విలీనం ఒక రాజకీయ ఆవశ్యకతకు కార్యరూపాన్ని ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో కారం రాఘవ, తగరం బాబూరావు, ధర్మరాజు, మడకం శాంతి కుమారి, రాజమ్మ, కుంజా వెంకటేష్, వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్


పట్టణంలో తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పేదలకు ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూజివీడు డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి ఎం.సేవ్యానాయక్ మాట్లాడుతూ తిరివీధి లక్ష్మీ రామారావు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నూజివీడు నియోజకవర్గ పరిసరాల్లో ఉచిత నేత్ర, జనరల్ మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సేవా ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ తిరివీధి కృష్ణ ఆధ్వర్యంలో నిరుపేదల నివాసిత ప్రాంతాలను ఎంపిక చేసుకుని మెడికల్ క్యాంపులను నిర్వహించి ఉచిత పరీక్షలు, ఉచితంగా మందులు పంపిణీ చేయడం ఎంతో ఆదర్శనీయమన్నారు. ట్రస్ట్ తరఫున ఎన్ఎస్ ఆసుపత్రిలో రాయితీపై నేత్ర శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ వ్యవస్థాపక ఛైర్మన్ తిరివీధి కృష్ణ, ట్రస్ట్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - ఉంగుటూరు

విశ్రాంత ఉపాధ్యాయుడు పప్పు సంజీవరావు(64) సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన 2021లో రిటైర్డ్ అయ్యారు. ఈ నేపథ్యంలో దేవరపల్లి మండలం కృష్ణయ్యపాలెంలో పొలం నుంచి స్వగ్రామమైన ముత్యాలమ్మపురం వస్తుండగా చిన్న తాడేపల్లి వద్ద ఎస్ టర్నింగ్‌లోఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆయన ఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు అశోక్ కుమార్, కిషోర్ ఉన్నారు. ఆ ఇద్దరు ఉంగుటూరు మండల వెటర్నరీ వైద్యులుగా సేవలందిస్తున్నారు. సంజీవరావు మృతికి మండల ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.



సంజీవరావు (ఫైల్)

వేధింపులపై బాలిక ఫిర్యాదు

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

తన పట్ల ఇద్దరు వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించారని ఇంటర్ విద్యార్థిని పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేసింది. వివరాల ప్రకారం.. నూజివీడు పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలిక ఇంటర్ చదువుతుంది. ఈ క్రమంలో వరుసకు సోదరులైన ఇద్దరు తనను వేధించారని పట్టణ పోలీసులకు బాలిక ఫిర్యాదు చేసింది. కళాశాల నుంచి ఇంటికి వస్తున్న సమయంలో ఇద్దరు బైక్ ఎక్కమనడంతో వారిని నమ్మి ఎక్కగా తనను వేధించారని బాలిక ఫిర్యాదులో పేర్కొంది. బాలిక ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

పొగాకు బ్యారన్ దగ్ధం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లికి చెందిన లక్ష్మీ శివ పార్వతికి చెందిన బ్యారన్‌లో కొప్పుల ప్రసాద్ అనే కౌలు రైతు పొగాకు క్యూరింగ్ చేస్తుండగా గొట్టంపై పొగాకు కర్ర పడటంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు అప్రమత్తమై మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఫలితం లేకపోవడంతో ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే బ్యారన్ సామగ్రితో పాటు పొగాకు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు 2.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోతున్నాడు.

గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి ఓ వ్యక్తి గాయాలపాలైన ఘటన మండలంలోని కనకపురం గ్రామంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన బంగారయ్య ఇంట్లో మండుతున్న గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు ఒక్కసారిగా పేలడంతో పక్కనే ఉన్న బంగారయ్యకు మంటలు అంటుకుని తీవ్ర గాయాలపాలయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు ఆయనను 108లో జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నాటుసారా స్థావరంపై దాడి

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని సూరేపల్లి గ్రామంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ సిహెచ్.అజయ్‌కుమార్‌సింగ్ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఫణికుమార్ తన సిబ్బందితో సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో చల్లారి గణేష్‌ను అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎ.మస్తానయ్య తెలిపారు.

జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి - ఏలూరు

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు జిల్లాలో 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా పరిధిలో 42,282 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 24,704 మంది, మహిళలు 17,571 మంది, ట్రాన్స్‌జెండర్లు ఏడుగురు ఉన్నారు. వీరు ఓటుహక్కు వినియోగించుకునేందుకు 66 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుక్కునూరు జిల్లా పరిషత్ పాఠశాల(పోలింగ్ కేంద్రం నెం.249), వేలేరుపాడు జిల్లా పరిషత్ పాఠశాల(250), జీలుగుమిల్లి జెడ్‌పి హైస్కూల్(251), బుట్టాయగూడెం జెడ్‌పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు(252, 253), పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు(254, 255), కొయ్యలగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు (262, 263), జంగారెడ్డిగూడెంలో జెడ్‌పి బాలుర హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు(264, 265, 266, 267), జంగారెడ్డిగూడెం గద్దే లక్ష్మీనరసమ్మ జెడ్‌పి బాలికల పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు (268, 269, 270), టి.నర్సాపురంలో జెడ్‌పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (271, 272), చింతలపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మూడు పోలింగ్ కేంద్రాలు (273, 274, 276), చింతలపూడి ప్రభుత్వ హైస్కూల్లో ఒక పోలింగ్ కేంద్రం (275), లింగపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (277, 278), కామవరపుకోట జెడ్‌పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (279, 280), ద్వారకాతిరుమల మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (281, 282), ద్వారకాతిరుమల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం (283), ఉంగుటూరు జెడ్‌పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (318, 319), ఉంగుటూరు కమ్యూనిటీ హాలులో ఒక పోలింగ్ కేంద్రం (320), భీమడోలు ఎంపిపి పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు (321, 323), భీమడోలు గ్రామ పంచాయతీ ఆఫీసులో ఒక పోలింగ్ కేంద్రం (322), పెదవేగి జెడ్‌పి హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (324, 325), పెదవేగి ఎంపిపి స్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (326, 327), పెదపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రెండు పోలింగ్ కేంద్రాలు (328, 329), పెదపాడు ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం (330), ఏలూరు గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు (331, 332, 333, 334), ఏలూరు కోటదిబ్బలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు (335, 335ఎ, 336, 336ఎ,) ఏలూరు రూరల్ గుడివాకలంకలో ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం (337), ఏలూరు అశోక్ నగర్‌లో ఎస్‌పిడిబిటి జూనియర్ కళాశాలలో రెండు పోలింగ్ కేంద్రాలు (338, 339), ఏలూరు సెయింట్ జేవిఆర్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో రెండు పోలింగ్ కేంద్రాలు (340, 340ఎ), ఏలూరు సెయింట్ జేవిఆర్ ప్రైమరీ స్కూల్‌లో మూడు పోలింగ్ కేంద్రాలు (341, 341ఎ, 342), ఏలూరు లక్ష్మీవారపుపేట ఎఆర్ డిజికె మున్సిపల్ హైస్కూల్లో నాలుగు పోలింగ్ కేంద్రాలు (343, 344, 345, 346), దెందులూరు గారపాటి హైమావతి దేవి జెడ్‌పి హైస్కూల్‌లో రెండు పోలింగ్ కేంద్రాలు (347, 348), దెందులూరు ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం (349), నిడమర్రు ఎస్‌జిజి కెఆర్ జెడ్‌పిహెచ్ స్కూలులో ఒక పోలింగ్ కేంద్రం (పోలింగ్ స్టేషన్ నెం.350) ఏర్పాటు చేశారు.

నూజివీడులో త్వరలో ఫుడ్‌పార్క్

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాశక్తి - ముసునూరు

నూజివీడులో త్వరలో ఫుడ్‌పార్క్ నిర్మిస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. మండలంలోని ముసునూరు గ్రామంలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రక్రియపై సోమవారం అవగహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రూ.300 కోట్లతో నూజివీడు మామిడి మార్కెట్ యార్డు అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ గంటా మురళీ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆక్వా రైతులను ఆదుకోవాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

ప్రజాశక్తి - కలిదిండి

ఆక్వా రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో రైతాంగ సమస్యలపై సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పెట్టుబడులు పెరిగి, దిగుబడులు రాక ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారన్నారు. విద్యుత్ సబ్సిడీ పథకాన్ని ఆక్వా రైతులందరికీ వర్తింప చేయాలని, సీడ్, ఫీడ్ ధరలను తగ్గించాలని, చేపలు, రొయ్యలకు కనీస ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహంకాళిరావు, రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి 22 వరకు ఆధార్ నవీకరణ

ప్రజాశక్తి - భీమడోలు

మండలంలోని వివిధ గ్రామ సచివాలయాలు వేదికలుగా ఈ నెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఆధార్ నవీకరణ కార్యక్రమం చేపట్టినట్లు ఎంపిడిఒ పద్మావతి దేవి తెలిపారు. ఈ క్రమంలో నిర్వహిస్తున్న ఆధార్ మొబైల్ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు, ఇతర ప్రయోజనాల గురించి విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధీకులను ఎంపిడిఒ కోరారు. దీనిలో భాగంగా ఈనెల 18 ,19 తేదీల్లో ఆగడాలలంక, పూళ్ల, భీమడోలు గ్రామ సచివాలయాలు వేదికగా, ఇదే క్రమంలో ఈ నెల 20 ,21 తేదీల్లో చెట్టున్నపాడు, కురెళ్లగూడెం, పొలసానిపల్లి గ్రామ సచివాలయాలు వేదికలుగా మొబైల్ క్యాంపులు నిర్వహిస్తామని ఎంపిడిఒ తెలిపారు.

రాజేంద్రప్రసాద్‌ను గెలిపించాలని ప్రచారం

ముదినేపల్లి : కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పలువురు కూటమి నాయకులు కోరారు. శ్రీహరిపురం గ్రామ సర్పంచి పరసా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం మండలంలో శ్రీహరిపురం, స్తంభం చెరువు గ్రామాల్లో రాజేంద్రప్రసాద్‌కు ఓట్లు వేయాలని ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు.

ఆగని ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలు, మట్టి తోలకాలు

కలెక్టర్‌కు వ్యకాస నేత ఫిర్యాదు

ముదినేపల్లి :మండలంలోని వణుదుర్రులో అనుమతులు లేకుండా ఆక్వా చెరువుల అక్రమ తవ్వకాలు, మట్టి తోలకాలు కొనసాగుతూనే ఉన్నాయి. రెండు పంటలు పండే పచ్చని పంటపొలాలను కొందరూ బడా బాబులు ఆక్వా చెరువులుగా తవ్వకాలు చేస్తూ మట్టిని మాత్రం టిప్పర్ల ద్వారా జాతీయ రహదారి విస్తరణ పనులకు అంటూ విక్రయిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. ఈ తంతు అంతా మండలంలోని వణుదు ర్రులో జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. రాత్రి పగలు అనే తేడా లేకుండా నిరంతరం చెరువుల తవ్వకాలు, మట్టి తోలకాలు జరుగుతున్న రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంపై గ్రామస్తుల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నం మాధవ గ్రామంలో జరుగుతున్న చెరువుల అక్రమ తవ్వకాలు, మట్టి తోలకాలు నిలుపుదల వేయాలంటూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కొన్నిరోజులుగా గ్రామ సమీపంలో అనుమతులు లేకుండా రెండు చోట్ల పచ్చని పంటపొలాలను ఆక్వా చెరువులుగా మారుస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ఈ తవ్వకాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయం మండల రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదన్నారు. వెంటనే చెరువుల అక్రమ తవ్వకాలు, మట్టి తోలకాలను నిలుపుదల చేయాలని, లేకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు. వణుదుర్రులో జరుగుతున్న చెరువుల అక్రమ తవ్వకాలు, మట్టి తోలకాల విషయమై తహశీల్దార్ సుభానిని వివరణ కోరగా వెంటనే చెరువుల తవ్వకాలను నిలుపుదల చేస్తామని చెప్పారు.

యాత్రికులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

బలివేలో ఏర్పాట్లు పరిశీలించిన నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజు

ప్రజాశక్తి - ముసునూరు

మండలంలోని బలివేలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద ఈ నెల 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు మహాశివరాత్రి కల్యాణోత్సవాలు జరగనున్నాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లను నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణరాజ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ తేదీన సుమారు రెండు లక్షలకు పైగా యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా దర్శనమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. స్నాన ఘాట్లను, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లను, దర్శనానికి క్యూ లైన్ ఏర్పాట్లు రెండు, మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు ఆలయ కార్యనిర్వహణాధికారి పామర్తి సీతారామయ్య, ఎంపిడిఒ జి.రాణి, తహశీల్దార్ కె.రాజకుమార్, ఇఒపిఆర్‌డి బసవరాజు సత్యనారాయణ, పలు శాఖల అధికారులు ఉన్నారు.

నా భర్త నుంచి ప్రాణ హాని ఉంది

రక్షణ కల్పించాలని వివాహిత వేడుకోలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

తన భర్త నుంచి తనకు ప్రాణహాని ఉందని, పోలీసులు తన భర్తపై చర్యలు తీసుకుని తనను రక్షించాలని ఓ వివాహిత కోరింది. భర్త దాడిలో గాయాలపాలైన భార్య ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఈ సందర్భంగా బాధిత మహిళ తుమ్మల జ్యోత్స్న సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ లింగంపాడు గ్రామానికి చెందిన తనకు శ్రీను అనే వ్యక్తితో పదేళ్ల క్రితం వివాహమైందని తెలిపింది. మూడేళ్ల వరకు తన భర్త మంచిగానే ఉన్నాడని, అనంతరం వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను వేధిస్తున్నాడని వాపోయింది. ఈ విషయంపై భర్తను ప్రశ్నించగా తనకు డబ్బు కావాలని, అందుకే ఆమెతో తిరుగుతున్నానని చెప్పాడని తెలిపింది. వేరే మహిళతో కలిసి తిరుగుతున్న ఫొటోలను తన అత్త మామలకు చూపిస్తే నువ్వు కట్నం తీసుకొచ్చావా అంటూ తననే తిట్టేవారని వాపోయింది. అప్పటికి తాను ఆశ్రం ఆసుపత్రిలో పని చేస్తున్నానని, డబ్బు సరిపోవట్లేదని భర్త వేధించడంతో అపోలో ఆసుపత్రిలో చేరానని తెలిపింది. నెలకు ఒకసారి పిల్లలను చూసేందుకు ఇంటికి వచ్చేదాన్ని అని, గత శుక్రవారం హైదరాబార్ నుంచి ఇంటికి వెళ్లగా తన తలపై ఇనుప రాడ్డుతో దాడి చేశాడని తెలిపింది. ఆమె తల్లిదండ్రులు ఐదు సెంట్ల స్థలం, బంగారం పెట్టగా బంగారం సైతం లాక్కుని, స్థలాన్ని తన పేరు మీద రాయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త నుంచి తనకి ప్రాణహాని ఉందని, పోలీసులు అతనిపై చర్యలు తీసుకొని తనను రక్షించాలని కోరింది.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - చింతలపూడి

మున్సిపల్ ఉద్యోగ కార్మికుల వేతనాల చెల్లింపు పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖలకే అప్పజెప్పాలని ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ పావనికి సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు, పనుల అప్పగింత నిర్వహణ సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలన్నారు. అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు. ఇంజినీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. రెగ్యులర్ ఉద్యోగ, కార్మికుల వలె అవుట్‌సోర్సింగ్ ఉద్యోగ, కార్మికుల రిటైర్‌మెంట్ వయస్సు (62) ఏళ్లకు డిమాండ్ చేశారు. వినతిపత్రం మున్సిపల్ వర్కర్స్ (ఎఐటియుసి) చింతలపూడి శాఖ అధ్యక్షురాలు వెలగాడి అనురాధ వడిత్యాబాలు, పి.నాగమణి, పొదిలి చిన్నయ్య పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

మక్కువ ప్రజాశక్తి విలేకరిపై దాడికి వ్యతిరేకంగా నిరసనలు - కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

మన్యం పార్వతీపురం జిల్లాలోని మక్కువ మండల ప్రజాశక్తి విలేకరి రామారావుపై దాడి చేసి, చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడిన టిడిపి నేత వేణుగోపాల్‌నాయుడుపై కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరుతూ ఏలూరు జిల్లాలో విలేకరులు సోమవారం ఆందోళనబాట పట్టారు. పోలవరం మండలం పట్టిసీమలో మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డికి పోలవరం ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతిపత్రం అందించారు. చింతలపూడిలో సిఐ రవీంద్రకు, తహశీల్దార్ ప్రమద్వరకు వినతిపత్రాలు అందించారు. నూజివీడులో సబ్ కలెక్టర్ కార్యాలయంలోనూ, తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందించారు. కుక్కునూరు, చాట్రాయి, మండవల్లి, కామవరపుకోట, బుట్టాయగూడెం, ముసునూరు, ఆగిరిపల్లిలోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన చేపట్టి వినతిపత్రాలు అందించారు.



నూజివీడులో...



ఆగిరిపల్లిలో...




కుక్కునూరులో...



చింతలపూడిలో సిఐకు...



చింతలపూడిలో తహశీల్దార్‌కు...




బుట్టాయగూడెంలో...

ఐలూ ఆధ్వర్యాన నిరసన




తణుకులో వినతి అందిస్తున్న జర్నలిస్టులు, లాయర్లు

ప్రజాశక్తి విలేకరి ఎం.రామారావుపై టిడిపి మండల అధ్యక్షులు వేణుగోపాల్‌నాయుడు దాడి చేయడం, బెదిరించడం హేయమైన చర్య అని ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామన మునిస్వామి ఖండించారు. ప్రజాశక్తి విలేకరిపై దాడికి నిరసనగా ఐలు ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీలల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి డిప్యూటీ తహశీల్దార్ ఎన్.శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ విలేకరిపై దాడి అప్రజాస్వామికమన్నారు. పైగా చంపుతానని బెదిరించిన వేణుగోపాలనాయుడుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విలేకరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు గొల్లపల్లి అంబేద్కర్, ప్రతాప్, ఎం.శాంసన్ తదితరులు పాల్గొన్నారు.



ముసునూరులో...



చాట్రాయిలో...

'జిఒ 77ను రద్దు చేయాలి'

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

కామన్ పీజీ సెట్ విధానాన్ని రద్దు చేయాలని, ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ పీజీ ప్రవేశాలు నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జిఒ 77ను రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమార్ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థి సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పీజీ విద్యార్థులకు శాపంగా ఉన్న జిఒ 77, కామన్ పీజీ సెట్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

పాఠశాలకు హ్యాండ్ మైక్ వితరణ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం బాలాజీనగర్ ఎంపిపి పాఠశాల అవసరాలకు డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హ్యాండ్ మైక్ అందించడం అభినందనీయమని విద్యాశాఖాధికారి బి.రాముడు తెలిపారు. డాంగేనగర్ అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు లింగంగుంట శ్రీనివాస్, ఉషారాణి దంపతుల ఆర్థిక సాయంతో బాలాజీ నగర్ ఎంపిపి పాఠశాలకు రూ.ఏడు వేల విలువైన హ్యాండ్ మైక్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎంఇఒ-1 బి.రాముడు, ఎంఇఒ-2 శ్రీరాములు మాట్లాడుతూ పేదలు ఉండే ప్రాంతాల్లో చైతన్య, సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందిస్తున్న డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘం సేవా కార్యక్రమాలను అభినందించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ఈ ప్రాంత ప్రజలు బాధ్యత వహించాలని సూచించారు. హ్యాండ్ మైక్ అందించిన దాతలు లింగంగుంట శ్రీనివాస్, ఉషారాణి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాంగే నగర్ అంబేద్కర్ యువజన సంఘ వ్యవస్థాపకులు అమృతల రంగా, గౌరవ అధ్యక్షులు నేలపోలు ప్రభాకర్, అధ్యక్ష కార్యదర్శులు కె.లక్ష్మణరావు, పఠాన్ బాజీ, ఉపాధ్యక్షులు ఎల్.శ్రీనివాస్ ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

8న మెగా లోక్ అదాలత్

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి జూనియర్ సివిల్ కోర్టులో మార్చి ఎనిమిదో తేదీన జరిగే మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్.మధుబాబు కోరారు. కోర్టు ఆవరణలో న్యాయవాదులతో లోక్ అదాలత్‌పై సోమవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలన్నారు. రాజీ చేసుకునే వారి కోసం ప్రతిరోజు ఫ్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహిస్తున్నారన్నారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

హీల్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు ఉచిత విద్య, వసతి కల్పించడం, అంధులకు బ్రెయిలి లిపి, కంప్యూటర్ విద్య, సంగీత శిక్షణలు అందించడం, వికలాంగులకు కృత్రిమ కాళ్లను అందించడం వంటి సేవలను అందిస్తున్న హీల్ సేవలు ఎంతో అభినందనీయమని ఈనాడు చీఫ్ ఎడిటర్ మానుకొండ నాగేశ్వరరావు అన్నారు. హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్యప్రసాద్ 75వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం మండల పరిధిలోని తోటపల్లి హీల్ ప్యారడైజ్‌లో వికలాంగులకు కృత్రిమ కాళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో హీల్ సిఇఒ కె.అజయ్‌కుమార్, కార్యదర్శి టి.లక్ష్మి, డైరెక్టర్లు టి.భాస్కరరావు, రంగప్రసాద్, బాలాజీ, వై.ఎ.చౌదరి, సంఘ సేవకులు కె.శంకరరావు, డాక్టర్ ఉషా, డాక్టర్ చంద్రమోహన్, సిఒఒ ఎన్.అజయ్ పాల్గొన్నారు.